నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

గురువారం, తెలంగాణ
18 జూన్ 2026

నవాబుపేట మండల కేంద్రంలో
ప్రయివేట్ పాఠశాలను ప్రారంభించిన భీమ్ భరత్

వికారాబాద్, జూన్ 17(నినాదం): జిల్లా పరిధిలోని నవాబుపేట మండల కేంద్రంలో లో నూతనంగా ఏర్పాటైన ప్రయివేట్ పాఠశాల సంస్కృతి పాఠశాల ను చేవెళ్ళ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ పమేన భీమ్ భరత్ బుధవారం ప్రారంభించారు. పాఠశాల ఏదైనా విద్యార్థులు క్రమశిక్షణతో పాటు విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అభ్యసించి, ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వంతో పాటు ప్రైవేట్ విద్యాసంస్థలు కూడా విద్యారంగ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆయన కొనియాడారు. ఆధునిక సౌకర్యాలతో నాణ్యమైన విద్యను అందించడానికి ముందుకు వచ్చిన విద్యాసంస్థల యాజమాన్యాన్ని అభినందించారు. విద్యార్థులు పోటీ ప్రపంచానికి అనుగుణంగా ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకటయ్య బి బ్లాక్ అధ్యక్షులు పోలీస్ మధుసూదన్ రెడ్డి, స్థానిక సర్పంచ్ నరసింహారెడ్డి , సామ సంజీవ రెడ్డి, సర్పంచ్ లు నరసింహులు, లక్ష్మణ్, ఎస్ సెల్ అధ్యక్షుడు రామ కృష్ణ ,నాయకులు సంగమేశ్, సురేష్ గౌడ్, శివ ప్రసాద్, రాథోడ్, అనంత రాములు, పాండు రంగా రెడ్డి, వెంకటేష్ అమీర్ ఖాన్, ఉప సర్పంచ్ బాలరాజు, ఎం డి అదాన్, దాసు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలను
రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి
ఎన్నికల్లో జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

యుఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు చంద్రకాంత్

కుత్బుల్లాపూర్, జూన్ 17 (నినాదం) : తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జర్నలిస్టుల సమస్యలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ యూఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు ఎం.చంద్రకాంత్ పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ జర్నలిస్టుల పట్ల స్వరాష్ట్రంలోనే పాలకుల వివక్ష కొనసాగుతుందని, ముఖ్యంగా చిన్న మధ్య తరహా పత్రికలకు, వాటిలో పనిచేస్తున్న జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగుతుందని చంద్రకాంత్ ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేండ్లు కావస్తున్నా, జర్నలిస్టుల సమస్యలు ఏ ఒక్కటీ పరిష్కరించలేదని, గత ప్రభుత్వంలో మాదిరిగానే వివక్ష కొనసాగుతుందని ధ్వజమెత్తారు. చిన్న, మధ్య తరహా పత్రికల కు రెండేళ్ళుగా అడ్వర్టైజ్మెంట్ బిల్లులు ఇవ్వలేదని, అడ్వర్టైజ్మెంట్స్ తగ్గించారని అన్నారు. అన్ని మీడియా సంస్థలకు ప్రభుత్వం ఇవ్వాల్సిన పెండింగ్ బిల్స్ వెంటనే చెల్లించాలని, చిన్న, మధ్య తరహా పత్రికలు, పీరియాడికల్స్ కు ప్రభుత్వ ప్రకటనలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పత్రికలకు ఎంప్యానల్ తో సంబంధం లేకుండా నెలకు కనీసం ఒక అడ్వర్టయిజ్మెంట్ ఇవ్వాలని, ప్రింటింగ్ ప్రెస్ కోసం ఒక ఎకరం భూమిని కేటాయించాలని కోరారు.ఎంపానల్మెంట్ సదుపాయం పత్రికలకు కల్పించాలని, జర్నలిస్టులకు ప్రింటింగ్ ప్రెస్ ఏర్పాటుకు అవకాశం కల్పించాలని సూచించారు. అక్రెడిటేషన్ కార్డులతో పాటు ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా హెల్త్ కార్డులు, భీమా సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. కేబుల్ టీవీ న్యూస్ ఛానళ్ళకు అక్రెడిటేషన్ 1 కార్డులు పెంచాలని, ఇంటర్నెట్ ప్రోటోకాల్ (ఐ.పీ టీ.వి) న్యూస్ ఛానళ్ళకు అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని, డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు ఇళ్ళస్థలాల కేటాయింపు విషయంలో ప్రభుత్వం ఇంత వరకు సరైన నిర్ణయం తీసుకోకుండా నాన్చుడు ధోరణి అవలంభిస్తున్నదని, ఈ ధోరణి విడనాడి కొత్త పాలసీతో అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని ఎం చంద్రకాంత్ డిమాండ్ చేశారు. సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ స్కీమ్ అమలు చేయాలని, మహిళా జర్నలిస్టులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని కోరారు.

ఖాజిపల్లి జిఎంఆర్ కాలనీలో
ప్రజలకు సకల సౌకర్యాలు
పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్చెరు, జూన్ 17 (నినాదం): గడ్డ పోతారం మున్సిపల్ పరిధిలోని ఖాజిపల్లి జిఎంఆర్ కాలనీలో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు కృషి చేస్తున్నామని.. త్వరలోనే అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టబోతున్నట్లు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం ఉదయం ఖాజిపల్లి పరిధిలోని జిఎంఆర్ కాలనీ, జర్నలిస్ట్ కాలనీలలో ఎమ్మెల్యే జిఎంఆర్ పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా సర్వేనెంబర్ 181 లో ప్రజల సౌకర్యార్థం గుడి, మసీదు, చర్చి, స్మశాన వాటిక, అంగన్వాడి, చట్ పూజ ఘాట్, క్రీడా మైదానం, ప్రాథమిక పాఠశాల నిర్మాణాలకు త్వరలో స్థలాలు కేటాయించి..భవన నిర్మాణాల పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. జర్నలిస్ట్ కాలనీలో సీసీ రోడ్లు, అంతర్గత మురుగునీటి కాలువల నిర్మాణాలకు నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం జిఎంఆర్ కాలనీలో గ్రామ దేవత గుడి నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సుష్మ శ్రీకాంత్, తహసిల్దార్ ఆంథోనీ, మాజీ జెడ్పీటీసీ బాల్ రెడ్డి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైబ్ క్రాఫ్ట్ డిజిటల్ మార్కెటింగ్ ఆఫీస్
ప్రారంభించిన వంగ రాజేశ్వర్ రెడ్డి

సిద్దిపేట ప్రతినిధి
జూన్ 17(నినాదం): సిద్దిపేట పట్టణం 16 వ వార్డులో యువకుడు వరుణ్ స్థాపించిన వైబ్ క్రాఫ్ట్ డిజిటల్ మార్కెటింగ్ ఆఫీస్ ను వంగ రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత తమకు ఉన్న ప్రతిభను గుర్తించి, తాము నైపుణ్యం కలిగిన రంగాల్లో రాణించాలని సూచించారు. ముఖ్యంగా వ్యాపార రంగంలో యువత ముందుకు రావడం ఆనందదాయకమని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమకు నచ్చిన రంగంలో స్థిరపడుతూ, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు.

గీతంలో 2026-27 విద్యా సంవత్సరానికి ప్రవేశాలు

గీతం స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రారంభం
వెల్లడించిన ప్రోవీసీ ప్రొఫెసర్ డీ.ఎస్.రావు

పటాన్చెరు, జూన్ 17 (నినాదం): హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో 2026-27 విద్యా సంవత్సరానికి అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులలో ప్రవేశాలు కొనసాగుతున్నట్లు బుధవారం విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో వెల్లడించారు. ఒక కీలక విద్యా మైలురాయిగా, విశ్వవిద్యాలయం తన బహుళ విషయక అభ్యాస పర్యావరణ వ్యవస్థను మరింత విస్తరిస్తూ, గీతం స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ ను ప్రారంభించినట్లు తెలియజేశారు. హైదరాబాదు ప్రాంగణం ఈ ఏడాది అనేక కొత్త కోర్సులను ప్రవేశపెట్టిందని తెలిపారు. వాటిలో ఇంటిగ్రేటెడ్ టీచర్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్ కింద నాలుగేళ్ల ఇంటిగ్రేటెడ్ బీఏ బీఈడీ, బీఎస్సీ బీఈడీ; బోవర్ స్కూల్ ఆఫ్ ఎంటర్ ప్రెన్యూర్ షిప్ సహకారంతో బీబీఏ (ఎంటర్ ప్రెన్యూర్ షిప్); అలాగే బీఎస్సీ మైక్రోబయాలజీ, ఎమ్మెస్సీ బయోటెక్నాలజీ, ఎంటెక్ రోబోటిక్స్ అండ్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, ఎం.ఫార్మా (ఇండస్ట్రియల్ ఫార్మసీ -- పీసీఐ ఆమోదం పొందాల్సి ఉంది) వంటివి ఉన్నట్లు వివరించారు. ఈ మార్పుచేర్పులు, అభివృద్ధి చెందుతున్న పరిశ్రమ పోకడలు, సామాజిక అవసరాలకు అనుగుణంగా విద్యను తీర్చిదిద్దాలనే గీతం నిబద్ధతను ప్రతిబింబిస్తున్నాయన్నారు. గీతం హైదరాబాదు ప్రత్యేకత, దాని లిబరల్ ఎడ్యుకేషన్ ఫ్రేమ్ వర్క్ అని, ఇది విద్యార్థులకు వివిధ విభాగాలలో మేజర్, మైనర్లను కలపడానికి వీలుకల్పిస్తూ, ఆయా విద్యార్థుల అభిరుచికి అనుగుణంగా విద్యనభ్యసించ వచ్చని తెలిపారు. ఈ విధానం అభ్యాసకులను భవిష్యత్తుకు సిద్ధంగా ఉండే నైపుణ్యాలను పెంపొందించుకుంటూ, జ్ఞానంలో లోతు, విస్తృతి.. రెండింటినీ పొందేందుకు అనుమతిస్తుందన్నారు. గీతం ప్రవేశ పరీక్ష (గాట్-2026) ద్వారా గానీ, లేదా టీజీ/ఏపీ ఈఏపీసెట్, ఎన్ సెట్, నాటా, జేఈఈ, సీయూసెట్, క్యాట్ (టీజీ ఏ ఏపీ) (ఈ ఏ పి సి ఈ టి) (ఎన్ సి ఈ టి) (ఎన్ ఏ టి ఏ) (జేఈ) (సి యు ఈ టి) (సి ఎ టి) ఇతర గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర స్థాయి ప్రవేశ పరీక్షల ద్వారా కూడా ప్రవేశాలు పొందవచ్చని తెలిపారు. అర్హత పరీక్షలో చూపిన ప్రతిభ, పనితీరు ఆధారంగా, విద్యార్థులు ట్యూషన్ ఫీజు, ఆహారం, వసతిలో వంద శాతం వరకు ఉపకార వేతనాలను (స్కాలర్ షిప్) పొందవచ్చని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయం నిర్వహించే జాతీయ-స్థాయి ప్రవేశ పరీక్ష (గాట్-2026) జూన్ 28న దేశ వ్యాప్తంగా ఆన్ లైన్ విధానంలో జరగనుందని, దానికి దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ జూన్ 26న అని వెల్లడించారు. గీతం, హైదరాబాద్ ప్రాంగణం తన స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్, బిజినెస్, హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్, ఆర్కిటెక్చర్, ఫార్మసీ, పబ్లిక్ పాలసీ, కొత్తగా స్థాపించిన స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ ద్వారా వివిధ కోర్సులను అందిస్తోందన్నారు. కృత్రిమ మేధస్సు (ఏఐ), డేటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ, బయోటెక్నాలజీ, ఎంటర్ ప్రెన్యూర్ షిప్, ఫార్మసీ, ఆర్కిటెక్చర్, సైకాలజీ, ఎకనామిక్స్, మీడియా స్టడీస్, టీచర్ ఎడ్యుకేషన్ వంటి పలు అభివృద్ధి చెందుతున్న రంగాలకు అనుగుణంగా కోర్సులను రూపొందించినట్లు తెలియజేశారు. గీతం హైదరాబాద్, 350కి పైగా ప్రముఖ నియామక సంస్థలతో బలమైన సంబంధాలను కొనసాగిస్తూ, విభిన్న రంగాలలో ఉద్యోగ అవకాశాలను అందిస్తోందన్నారు. గీతం హైదరాబాదు పరివర్తనాత్మక విద్య వ్యక్తులను అర్థవంతమైన వృత్తిని నిర్మించుకోవడానికి, సమాజానికి దోహదపడటానికి శక్తినిస్తుందని తాము విశ్వసిస్తున్నట్లు గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డి.ఎస్.రావు తెలిపారు. స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ ను ప్రారంభించడం, రోబోటిక్స్, ఏఐ, వ్యవస్థాపకత, జీవశాస్త్రాలు, ఇతర అభివృద్ధి చెందుతున్న రంగాలలో కొత్త కోర్సులను ప్రవేశపెట్టడం వంటివి, వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రపంచానికి విద్యార్థులను సిద్ధం చేయాలనే గీతం నిబద్ధతను ప్రతిబింబిస్తోందన్నారు. లిబరల్ ఎడ్యుకేషన్ ఫ్రేమ్ వర్క్, బహుళ-విషయాల అభ్యాస వాతావరణం ద్వారా, విద్యార్థులు వారి ఆసక్తులను అన్వేషించడానికి, విమర్శనాత్మక నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న నిపుణులుగా, ఆవిష్కర్తలుగా, నాయకులుగా ఎదగడానికి తాము అవకాశాలను కల్పిస్తున్నట్లు ఒకింత గర్వంగా వెల్లడించారు.

జవహర్‌నగర్ ప్రధాన రోడ్డు విస్తరణ పనుల్లో నాణ్యతా లోపాలు

- డిస్మెంటల్ మెటీరియల్‌తో రోడ్డు మరమ్మత్తులు...విచారణ జరిపించండి
- సిపిఐ మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి తోటపల్లి శంకర్

జవహర్ నగర్, జూన్ 17 (నినాదం): జవహర్ నగర్ ప్రధాన రోడ్డు విస్తరణ పనుల్లో తీవ్రమైన నాణ్యత లోపాలు జరుగుతున్నాయని డిస్మెంటల్ మెటీరియల్ తో రోడ్డు మరమ్మత్తులు జరుపుతున్నారని దీనిపై వెంటనే విచారణ జరిపించాలని సిపిఐ మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జి తోటపల్లి శంకర్ డిమాండ్ చేశారు. మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ లో జవహర్ నగర్ నుండి చెన్నాపూర్ వెళ్లే 100 ఫీట్ల ప్రధాన రహదారి విస్తరణ మరమ్మత్తు పనుల్లో తీవ్రమైన నాణ్యత లోపాలు జరుగుతున్నాయని సిపిఐ మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జి తోటపల్లి శంకర్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం సిపిఐ నాయకత్వ బృందం జవహర్ నగర్ చెన్నాపురం ప్రధాన రహదారిని క్షేత్రస్థాయిలో పరిశీలించిందని రోడ్డు మధ్యలో ఉన్న పెద్ద విద్యుత్ స్తంభాలను తొలగించకుండానే అలాగే వదిలేసి రోడ్డు విస్తరణ పనులు చేపట్టడం అధికారుల బాధ్యతరాహిత్యానికి నిదర్శనం అన్నారు. నెలల తరబడి ఈ రోడ్డు విస్తరణ పనులు సాగదీయడం వల్ల నిత్యం ఎన్నో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజల ప్రాణాలతో ఆటలాడడం తగదని ద్వజమెత్తారు. ప్రస్తుతం జూన్ మాసం కావడంతో పాఠశాలలు పునఃప్రారంభం కావడంతో సైకిళ్లపై వెళ్లే విద్యార్థులు రోడ్డు దుస్థితి కారణంగా తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని విద్యార్థుల నిత్యం ప్రమాదాల బారిన పడుతున్నారని తమ ఆందోళన వ్యక్తం చేశారు. మూలిగే నక్కపై తాటి కాయ పడ్డచందంగా ఇప్పటికే డంపింగ్ యార్డ్ కాలుష్యంతో నరకయాతన అనుభవిస్తున్న జవహర్ నగర ప్రజల పరిస్థితి మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా తయారైందని విమర్శించారు. రోడ్డు పనుల ఆలస్యం వల్ల లేస్తున్న దుమ్ము ధూళితో స్థానిక ప్రజలు ప్రయాణికులు తీవ్రమైన శ్వాసకోశ సమస్యల బారిన పడుతున్నారని తమ ఆవేదన వ్యక్తం చేశారు. వీటికి తోడు ఇతర ప్రాంతాల నుండి తీసుకువచ్చిన డిస్మెంటల్ మెటీరియల్ ను ఇక్కడ రోడ్డు మరమ్మతులకు వాడుతూ నిధులను దుర్వినియోగం చేస్తున్నారని మండిపడ్డారు. ఇకనైనా తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి రోడ్డు మధ్యలో ఉన్న స్తంభాలను తొలగించి నాణ్యమైన మెటీరియల్తో యుద్ధ ప్రాతిపదికన రోడ్డు పనులను పూర్తిచేయాలని ప్రజలకు రవాణా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు నిమ్మల నరసింహులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ అన్వర్, సిపిఐ కాప్రా మండల కార్యదర్శి దర్శనం యాదగిరి, గిరిజన సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి స్వరూపానాయక్, సిహెచ్. మాధవి, డి. మల్లిక తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వానికి
"పెన్షన్" టెన్షన్..
పేదలపై ఎందుకీ కక్ష?

బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు
వీరారెడ్డి నరేందర్ రెడ్డి

కుత్బుల్లాపూర్, జూన్ 17 (నినాదం): రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాల కాలం గడిచినా, పేదలకు సామాజిక భద్రత కల్పించాల్సిన పెన్షన్ల విషయంలో పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వీరారెడ్డి నరేందర్ రెడ్డి విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 20 లక్షల కొత్త, పాత పెన్షన్ దరఖాస్తులు పెండింగ్‌లో ఉండటంతో వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో దివ్యాంగులకు నెలకు రూ.6,000, వృద్ధులు, వితంతువులకు రూ.4,000 పెన్షన్ అందిస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన తరువాత ఆ హామీలను అమలు చేయకుండా పాత పెన్షన్లనే కొనసాగిస్తూ ప్రజలను మోసం చేస్తోందని ఆరోపించారు.ప్రస్తుతం రాష్ట్రంలో దాదాపు 20 లక్షల మంది అర్హులు చేయూత పెన్షన్ కోసం ఎదురుచూస్తుండగా, ప్రభుత్వం బడ్జెట్‌లో కేవలం 2 లక్షల కొత్త పెన్షన్లకే పరిమితమవడం బాధాకరమన్నారు. మిగిలిన లక్షలాది మంది పేదల భవిష్యత్తును కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ గౌరవప్రదంగా, ఎలాంటి ఇబ్బందులు లేకుండా పెన్షన్లు ఇంటి వద్దకే అందేవని పేర్కొన్నారు. నేడు కాంగ్రెస్ పాలనలో పేదలకు పెన్షన్ల స్థానంలో టెన్షన్ మాత్రమే మిగిలిందన్నారు.జీడిమెట్ల 132 డివిజన్‌తో పాటు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అర్హులందరికీ తక్షణమే పెండింగ్ పెన్షన్లు మంజూరు చేయాలని, ఎన్నికల హామీ మేరకు పెంచిన పెన్షన్ మొత్తాలను వెంటనే అమలు చేయాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేశారు.పేదల హక్కుల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని, అవసరమైతే ప్రజలతో కలిసి ఆందోళనలు చేపడతామని వీరారెడ్డి నరేందర్ రెడ్డి పత్రికా ప్రకటనలో హెచ్చరించారు.

ఛలో హైదరాబాద్‌కు జర్నలిస్టులు తరలిరావాలి

సిద్దిపేట బ్యూరో, జూన్ 17,(నినాదం): తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు మామిడి సోమయ్య పిలుపు మేరకు ఈ నెల 18న తలపెట్టిన ఛలో హైదరాబాద్ కు జర్నలిస్టులు తరలి రావాలని టి డబ్ల్యూ జే ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సత్తు మహిపాల్ రెడ్డి పిలుపు నిచ్చారు.బుధవారం రోజున జిల్లా కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్య పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగా కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ నెల18 న ఉదయం 10 గంటలకు రాష్ట్రం నలుమూలల నుంచి హైదరాబాద్ కు తరలివచ్చే జర్నలిస్టులతో అసెంబ్లీ వద్ద గల గన్ పార్క్ నుంచి ప్రదర్శన ప్రారంభమవుతుందని ఆయన తెలిపారు. ఈ నిరసన ప్రదర్శనలో జర్నలిస్టులతో పాటు వివిధ పత్రికల నిర్వాహకులు, కేబుల్ టీవీ నిర్వాహకులు అధిక సంఖ్యలో పాల్గొనున్నట్లు తెలిపారు. తెలంగాణ జర్నలిస్టుల పట్ల స్వరాష్ట్రంలోనే పాలకుల వివక్ష కొనసాగుతుందని, ముఖ్యంగా చిన్న మధ్య తరహా పత్రికలకు, వాటిలో పనిచేస్తున్న జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేండ్లు కావస్తున్నా జర్నలిస్టుల సమస్యలు ఏ ఒక్కటీ పరిష్కరించలేదని, గత ప్రభుత్వంలో మాదిరిగానే వివక్ష కొనసాగుతుందని ధ్వజమెత్తారు. చిన్న, మధ్య తరహా పత్రికలు, పీరియాడికల్స్ కు రెండేళ్ళుగా అడ్వర్టైజ్మెంట్ బిల్లులు ఇవ్వలేదని,అడ్వర్టైజ్మెంట్స్ తగ్గించారని అన్నారు. అన్ని మీడియా సంస్థలకు ప్రభుత్వం ఇవ్వాల్సిన పెండింగ్ బిల్స్ వెంటనే ఇవ్వాలని, చిన్న, మధ్య తరహా పత్రికలు, పీరియాడికల్స్ కు ప్రభుత్వ ప్రకటనలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పత్రికలకు ఎంప్యానల్ తో సంబంధం లేకుండా నెలకు కనీసం ఒక అడ్వర్టయిజ్మెంట్ ఇవ్వాలని, ప్రింటింగ్ ప్రెస్ కోసం ఒక ఎకరం భూమిని ప్రభుత్వ నామినల్ ధరకు ఇచ్చి ప్రింటింగ్ ప్రెస్ ఏర్పాటుకు రుణ సదుపాయం కల్పించాలని, చిన్న, మధ్య తరహా పత్రికలను ఎంపానల్మెంట్ చేయాలని కోరారు.జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులతో పాటు ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా హెల్త్ కార్డులు, భీమా సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. కేబుల్ టీవీ న్యూస్ ఛానళ్ళకు అక్రెడిటేషన్ కార్డులు పెంచాలని, ఇంటర్నెట్ ప్రోటోకాల్ (ఐపీ టీవీ) న్యూస్ ఛానళ్ళకు ఆక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని, డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు ఇళ్ళస్థలాల కేటాయింపు విషయంలో ప్రభుత్వం ఇంత వరకు సరైన నిర్ణయం తీసుకోకుండా నాన్చుడు ధోరణి అవలంభిస్తున్నదని, ఈ ధోరణి విడనాడి కొత్త పాలసీతో అర్హులైన జర్నలిస్టులందరికి ఇళ్ళస్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ స్కీమ్ అమలు చేయాలని, మహిళా జర్నలిస్టులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ డిమాండ్ల సాధనకై ఈనెల 18న తలపెట్టిన ఛలో హైదరాబాద్ కార్యక్రమంలో జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల నిరాహార దీక్షకు
ఎన్ఎంయూ సంపూర్ణ మద్దతు

సిద్దిపేట బ్యూరో, జూన్ 17,(నినాదం): ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులు 2017,2021 పేస్కేల్ ఏరియర్స్ మరియు రావలసిన అన్ని ఆర్థిక పరమైన చెల్లింపులు చెల్లించాలని కోరుతూ నేడు రాష్ట్రవ్యాప్తంగా రిటైర్డ్ అయిన ఉద్యోగులు బస్సు భవన్ (హైదరాబాద్) ముందు నిరాహార దీక్ష చేపడుతున్న దానికి నేషనల్ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర కమిటీ పక్షాన సంపూర్ణ మద్దతు ఉంటుందని,సర్వీసులో కొనసాగుతున్న కార్మికులు అందరూ సంఘీభావం తెలిపి విహారదీక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి మౌలానా బుధవారం రోజున పత్రికా ప్రకటనలో తెలిపారు.సంస్థలో దాదాపు 37,38 సంవత్సరాలు పనిచేసి రిటైర్డ్ అయిన తర్వాత తాము కష్టపడి పనిచేసిన తరువాత తమకు చెల్లించాల్సిన డబ్బులు యాజమాన్యం చెల్లించక పోవడం వల్ల చాలా మంది ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, యాజమాన్యం తక్షణమే ఆర్థికపరమైన అంశాలు పరిష్కరించాలని అన్నారు.

అనంతగిరిలో ఘనంగా
ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

కోదాడ,జూన్ 17(నినాదం): కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి జన్మదిన వేడుకలను అనంతగిరి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. అనంతగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాసేవలో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి, మాజీ ఎంపీపీ చుందూరి వెంకటేశ్వర్లు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు నాయక్, ఉపాధ్యక్షులు ధరావత్ కృష్ణ నాయక్, జిల్లా కార్యదర్శి కనగాల వీరయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాగి నరేష్, మహిళా అధ్యక్షురాలు ఖాజాబీ, నాయకులు జ్ఞానేందర్ రెడ్డి,కిరణ్ రెడ్డి,లింగా రాఘవరెడ్డి, గొంద్రియాల శాఖ బాబురావు, కంటూ వేణు, కత్రం నాగేందర్ రెడ్డి, ఆకారపు నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

కోదాడ,జూన్ 17(నినాదం): కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి ఉత్తమ్ రెడ్డి జన్మదిన వేడుకలను మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రజా సేవలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. కోదాడ అభివృద్ధికి సుమారు రూ.1938 కోట్ల నిధులతో రహదారులు, తాగునీరు, సాగునీరు, విద్య, వైద్య రంగాల్లో వేగవంతమైన అభివృద్ధి జరుగుతోందని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కోదాడ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు ఎర్నేని వెంకటరత్నం బాబు, సూర్యాపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన